Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 183 పేజీలు 8 వెల : 5 ఆదివారం 11 జనవరి 2026










## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం

2లో..




## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

### రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు

### ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు.

2లో..



# గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే

### జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

### నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది

### సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది

### మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు

జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా..

**అమరావతి:** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.



## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు

ప్రత్యామ్నాయా రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన

2లో..



2లో..

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

పూర్తిగా ఆగిపోయిన మంటలు

స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి

ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు



# వైద్యులు బిజీగా ఉన్నా... పేదలను విస్మరించరాదు

### ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి

### రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్

కాకినాడ:వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ అందించాలని వైద్య విద్యార్థులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి

కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకంటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.

వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు.

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని,

రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

# వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

### సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి

### ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి

- తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి
- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి




2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము.


2లో..

తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది.



2లో..

## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్




2లో..

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు

# హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**

వాషింగ్టన్: అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే
తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా


హైదరాబాద్: పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు. స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.?

## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం**

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా
విడిపించింది. మియాపూర్ - బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు విచారణకు లోకాయుక్త ఆదేశం




హైదరాబాద్: భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై విచారణకు లోకాయుక్త ఆదేశించింది. సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. భూభారతి చట్టాన్ని వాడుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. జనగామ జిల్లా కేంద్రంలో ఒకే రోజు రూ.8 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావడంతో లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసింది. భూ భారతిలో జరిగే కుంభకోణానికి సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమిషనర్, జనగామ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

# వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ



హైదరాబాద్:సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా
వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్,
పంతంగి టోల్‌ఎ÷-లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగులూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని.. వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

కోనసీమ: డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ
నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

# పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి




న్యూఢిల్లీ: తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన
తెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను
ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి. రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

**సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ**

అహ్మదాబాద్,: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శంచి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.
సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు. సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

# ఘనంగా ముగిసిన ఆవకాయ అమరావతి ఉత్సవాలు

**రెండ్రోజుల పాటు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



విజయవాడ: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో రెండో రోజు ఆవకాయ అమరావతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగిన ఈ ఉత్సవాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణానది తీరంలో నిర్వహించిన సాంస్కృతిక
కార్యక్రమాలు ఉత్సవ వాతావరణాన్ని మరింత సొగసుగా మార్చాయి. సంగీతం, నృత్య ప్రదర్శనలతో పాటు సినీ సాహిత్యంపై జరిగిన చర్చలు మంచి స్పందన పొందాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు పున్నమి ఘాట్‌ను కళా, సాంస్కృతిక వేదికగా నిలిపాయి. ఈ కార్యక్రమాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీకళ తదితరులు హాజరై కళాకారులను అభినందించారు. కాగా, రాష్ట్ర సంస్కృతి, వంటకాలు, సృజనాత్మక రంగాలను ప్రోత్సహించేలా ఈ ఫెస్టివల్‌లో 28 ప్రత్యేక ఈవెంట్లు, 4 వర్క్‌షాప్‌లు నిర్వహించారు.. ప్రపంచంలో ఫుడ్ అంటే భారతదేశం.. భారతదేశంలో ఫుడ్ అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వచ్చే స్థాయికి మన వంటకాలకు ఖ్యాతి ఉంది అంటూ ఆంధ్ర వంటల గొప్పదనాన్ని సీఎం చంద్రబాబు.. ఈ ఉత్సవాల ఆరంభంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఉత్సవాలు, సంబరాలు లేక ప్రజల్లో నవ్వులు కూడా కరువయ్యాయని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో నిర్వహించిన విజయవాడ ఉత్సవ్, అమ్మవారి దసరా ఉత్సవాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. ఒకప్పుడు దసరా అంటే మైసూరు, కలకత్తా గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా ఉత్సవాలు నిర్వహించాం అని చెప్పారు. ఇక, తెలుగు సినీ చరిత్ర గురించి ప్రస్తావించిన సీఎం చంద్రబాబు.. భక్త ప్రహ్లాద నుంచి బాహుబలి వరకు తెలుగు చిత్రసీమ ఎన్నో ప్రయోగాలు చేసింది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు వంటి మహానటులు కృష్ణాజిల్లా నుంచే వచ్చి సినిమా రంగానికి దిక్సూచిగా నిలిచారు..

## తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం

**మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న జనసేన**

హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమని జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. శనివారం ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ, రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, తెలంగాణలోని సాధ్యమైనన్ని మున్సిపల్ స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలోకి దించుతామని పార్టీ స్పష్టం చేసింది. ఇందుకోసం పార్టీ ఇప్పటికే తన కార్యచరణను ప్రారంభించింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీరమహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ ఎన్నికల ద్వారా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, ఆయన భావజాలాన్ని తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరవేయడమే ప్రధాన ఉద్దేశ్యమని జనసేన వెల్లడించింది. పవన్ కళ్యాణ్ కి తెలంగాణ ప్రాంతం పట్ల ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రజలకు వివరించి, రాష్ట్రంలో ఒక సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే ఈ పోటీ వెనుక ఉన్న అసలు లక్ష్యమని పార్టీ తన ప్రకటనలో వివరించింది. మున్సిపల్

# తులం గోల్డ్‌పై లోన్ ఎంతొస్తుంది.. వడ్డీ ఎంత?



మీరు గోల్డ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నారా? అయితే, కచ్చితంగా ఈ విషయాలు ముందే తెలుసుకోండి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై బ్యాంకులు ఎంత లోన్ ఇస్తాయి, వాటిపై వడ్డీ ఎంతుండొచ్చు అనే అంశాలను ఓసారి పరిశీలిద్దాం. బ్యాంకులు బంగారంపై లోన్ ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తాయి. బంగారం తాకట్టు ఉంటుంది కాబట్టి సురక్షితమైన లోన్‌గా పరిగణిస్తాయి. ఎమర్జెన్సీగా డబ్బులు అవసరమైనప్పుడు వేగంగా లోన్ మంజూరయ్యే మార్గాల్లో గోల్డ్ లోన్ ఒకటిగా చెప్పవచ్చు. అయితే, గోల్డ్ లోన్ తీసుకునే ముందే కొన్ని విషయాలు తెలుసుకోవాలి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై బ్యాంకులు ఎంత రుణం ఇస్తాయి? వడ్డీ రేట్లు ఎంతుండొచ్చు? ఎలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి అనే అంశాలను ఓసారి తెలుసుకుందాం. చిన్న వ్యాపారుల వద్ద బంగారాన్ని తాకట్టు పెట్టి లోన్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండడమే కాకుండా, మీ బంగారానికి భద్రత కూడా తక్కువే. అందువల్ల బంగారంపై రుణాలను పొందేందుకు బ్యాంకు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. వీటిలో ప్రాసెసింగ్ ఫీ ఉంటుందని గుర్తుంచుకోవాలి.

10 గ్రాములకు ఎంత లోన్ ఇస్తారు?

సాధారణంగా బ్యాంకులు 18 క్యారెట్ల నుంచి 24 క్యారెట్ల బంగారాన్ని తాకట్టుగా పెట్టుకుని లోన్ ఇస్తాయి. బంగారం విలువ కట్టేటప్పుడు ఆభరణాలపై ఉండే రాళ్లు, డిజైన్లను పరిగణనలోకి తీసుకోరు. బ్యాంకులు, బంగారం విలువపై 60 శాతం నుంచి 90 శాతం వరకు లోన్ వస్తుంది. అయితే, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు బ్యాంకులో తనఖా పెట్టాలనుకున్నప్పుడు గరిష్ఠం స్థాయిలో లోన్ ఇచ్చేందుకు బ్యాంకులు మొగ్గు చూపుతాయి. బంగారం విలువలో 90 శాతం వరకు లోన్ రావచ్చు. ప్రస్తుతం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.64 వేల పైన ఉంది. 90 శాతం లోన్ ఇస్తే మీకు రూ.57 వేల వరకు లోన్ వస్తుంది. అయితే, బంగారం రేటు రోజు రోజు మారుతుంది కాబట్టి మీరు తీసుకునే సమయంలో ఉన్న విలువ ఆధారంగా లెక్కించుకోవాల్సి ఉంటుంది. కొన్ని బ్యాంకులు 60 శాతమే ఇవ్వొచ్చు. వడ్డీ రేట్లు.. బ్యాంకులు ఎన్‌బీఎఫ్‌సీలు బంగారు రుణాలపై 8 నుంచి 26 శాతం వరకు వడ్డీ రేట్లను వసూలు చేస్తుంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు, వ్యవసాయ ఖర్చుల కోసం తక్కువ వడ్డీ రేటుకే బంగారు రుణాలు ఇస్తాయి. అయితే, రుణ గ్రహీతలు వారి పేరు మీద ఉన్న భూమి శిస్తు రశీదులు చూపెట్టాలి. ఇతర రుణాలపై బ్యాంకులు చక్రవడ్డీ వసూలు చేస్తాయి. బంగారు రుణాలపై సాధారణ వడ్డీ మాత్రమే వసూలు చేస్తాయి. రుణ బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లించ కపోతే బ్యాంకులు వివిధ మార్గాల ద్వారా నోటీసులు పంపిస్తాయి. వాటికి గడువు తేదీలోగా స్పందించకపోతే బంగారాన్ని వేలం వేస్తాయి.

# ప్రభుత్వ బ్యాంక్ గుడ్‌న్యూస్.. పెరిగిన వడ్డీ రేట్లు..

దిగ్గజ ప్రభుత్వ బ్యాంకుల్లో ఒకటి కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. తక్కువ కాల వ్యవధులపై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకుంది. ఇది డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంక్ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. లీడింగ్ పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. తన కస్టమర్లు సహా జనరల్ సిటిజెన్స్‌కు గుడ్‌న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంచేసింది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై అదే విధంగా.. రూ. 2 కోట్ల నుంచి రూ. 10 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఈ పెరిగిన వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం 2023, డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. బ్యాంకు ఎక్కువ టెన్యూర్ ఉన్న కాల వ్యవధులపై కాకుండా.. తక్కువ (షార్టర్ పీరియడ్) ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌కు సంబంధించి వడ్డీ రేట్లు పెంచింది. వీటిల్లో ఏ కాలపరిమితులపై ఎలా వడ్డీ ఇస్తుందో మనం చూద్దాం. రూ. 2 కోట్ల కంటే ఎక్కువ వ్యవధి డిపాజిట్లపై.. 46 నుంచి 90 రోజుల టెన్యూర్ ఉన్న వడ్డీ రేట్లను 5.25 శాతానికి చేర్చింది. 91



రోజుల నుంచి 179 రోజుల వ్యవధి ఉన్న ఎఫ్‌డీలపై 6 శాతానికి పెంచడం విశేషం. 180 రోజుల నుంచి 210 రోజుల వరకు కాలవ్యవధి ఉన్న బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 6.25 శాతానికి ఇదే సమయంలో 211 రోజుల నుంచి ఏడాది లోపు వ్యవధి ఉన్న డిపాజిట్లపై 6.50 శాతానికి వడ్డీ రేట్లను చేర్చింది. ఏడాది టెన్యూర్‌పై 7.25 శాతం వడ్డీ రేటు అమలు చేస్తోంది. రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్స్‌పై రెండేళ్ల వ్యవధి ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను పెంచింది. దీని కింద సూపర్ సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 7.75 శాతం, సాధారణ ప్రజలకు 7.25 శాతం వడ్డీ వస్తుంది. ఈ వడ్డీ రేట్లను ఇతర బ్యాంకులతో పోల్చి చూద్దాం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అక్టోబర్ 1న చివరిసారిగా వడ్డీ రేట్లను సవరించింది. ఇక్కడ వారం నుంచి పదేళ్ల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతంగా ఉంది. ఎస్‌బీఐలో వడ్డీ రేట్లు ఫిబ్రవరి 15 నుంచి స్థిరంగా ఉన్నాయి. అక్కడ జనరల్ పబ్లిక్‌కు 3 నుంచి 7.10 శాతం వడ్డీ రేట్లు ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ వస్తుంది. ఇక యెస్ బ్యాంకులో చూసినట్లయితే ఇక్కడ సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక సీనియర్ సిటిజెన్లకు ఇది 3.75 శాతం నుంచి 8.25 శాతంగా ఉంది. నవంబర్ 21 న చివరిసారి ఈ వడ్డీ రేట్లను సవరించింది బ్యాంక్.

# ఎస్‌బీఐ కీలక ప్రకటన..



ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనితో ఇకపై సులభంగా పేమెంట్లు చేయొచ్చు. ఈ సర్వీసుల్ని ఉచితంగానే పొందొచ్చు కూడా. ఎస్‌బీఐకి దేశవ్యాప్తంగా కోట్లాది మంది కస్టమర్లు ఉన్న సంగతి తెలిసిందే.దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంకు, అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన భారతీయ స్టేట్ బ్యాంక్.. తాజాగా తన కస్టమర్లకు శుభవార్త చెప్పింది. కొత్త సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వల్ల చాలా మందికి ఊరట కలుగుతుందని చెప్పొచ్చు. ఇంతకీ ఈ బ్యాంక్ ఏ సర్వీసుల్ని తీసుకొచ్చిందనేది మనం ఇప్పుడు చూద్దాం. తాజాగా ఎస్‌బీఐ.. వర్చువల్ డెబిట్ కార్డు సర్వీసుల్ని అందుబాటులోకి తెచ్చింది. యోనో కస్టమర్లు ఇకపై ఈ సర్వీసుల్ని ఇప్పుడు ఇంటి దగ్గరి నుంచే పొందొచ్చు. యోనో యాప్ ద్వారా ఈ వర్చువల్ డెబిట్ కార్డును కూడా పొందొచ్చు.

ఫిజికల్ డెబిట్ కార్డు కోసం బ్యాంకుకు వెళ్లే పని లేకుండానే.. ఆన్‌లైన్‌లో ఈజీగా వర్చువల్ డెబిట్ కార్డు వస్తుంది. ఈ డెబిట్ కార్డు ఎలా పొందాలి? దీనితో కలిగే బెనిఫిట్స్ ఏంటి.. అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాల్ని ఇప్పుడు తెలుసుకుందాం.

మీరు ఎస్‌బీఐకి చెందిన యోనో యాప్ వాడుతున్నారా? ఈ యాప్‌తో తక్షణమే వర్చువల్ డెబిట్ కార్డు జనరేట్ చేసుకోవచ్చు. దాని ద్వారా క్యాష్‌లెస్ ట్రాన్సాక్షన్స్ నిర్వహించుకోవచ్చు. అలాగే కాంటాక్ట్‌లెస్ పేమెంట్స్ కూడా చేయొచ్చు. ఇంకా కార్డు యూసేజ్ కస్టమైజ్ చేసుకోవ చ్చు. లిమిట్ సెట్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. రూపే, వీసా, మాస్టర్ కార్డ్ ఆప్షన్లలో లభిస్తుంది. మీరు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ఈ వర్చువల్ డెబిట్ కార్డు వినియోగించుకోవచ్చు. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ క్షణాల్లో వస్తుంది. ఇ-కామర్స్ లావాదేవీల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ చేసుకోవచ్చు. ట్రాన్సాక్షన్లను కూడా మొబైల్ ద్వారా చెల్లించవచ్చు. జీరో ఇష్యూయెన్స్ ఫీజు బెనిఫిట్ ఉంది. వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా లేవు. ఎకో ఫ్రెండ్లీగా ఉంటుంది. మీరు యోనో యాప్ ఉపయోగిస్తున్నట్లయితే.. ఈ వర్చువల్ డెబిట్ కార్డ్ సేవలు పొందొచ్చు. ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఈ సేవలు పొందే వీలుంటుంది. క్షణాల్లోనే కార్డును జనరేట్ చేసుకోవచ్చు.

# కుటుంబం మొత్తానికి ఒకే ఖాతా..



కుటుంబ సభ్యుల్లో ఎంత మంది ఉంటే దాదాపు అన్ని బ్యాంక్ అకౌంట్లు ఉంటాయి. దీంతో మినిమమ్ బ్యాలెన్స్, ఛార్జీలు, నిర్వహణ వంటి అంశాల్లో ఇబ్బందులు వస్తుంటాయి. వాటన్నింటికి పరిష్కారం చూపేందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకొచ్చింది. దీంతో 9 రకాల బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం. ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త రంగ సేవింగ్స్, కరౌంట్ అకౌంట్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది. బీఓబీ పరివార్ అకౌంట్ పేరుతో కొత్త సేవలు తెచ్చింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బీఓబీ కే సంగ్ త్యోహార్ కి ఉమాంగ్ ఫెస్టివల్ క్యాంపెయిన్‌లో భాగంగా ద మై ఫ్యామిలీ మై బ్యాంక్ సెగ్మెంట్ సేవలు తీసుకొచ్చింది. దీని ద్వారా కుటుంబంలోని సభ్యులందరి ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పలు బెనిఫిట్స్ అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఎవరి ఖాతాను వారు నిర్వహించుకుంటారు. కానీ, ఖాతాల్లో కనీస త్రైమాసిక బ్యాలెన్స్ అనేది గ్రూప్ లేదా కుటుంబం పరంగా లెక్కించనుంది బీఓబీ. దీంతో ఒక్కో ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించాల్సిన అవసరం ఉండదు. ఈ అంశంపై బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైల్ లయబిలిటీస్, ఎన్ఆర్ఐ బిజినెస్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్ర సింగ్ నేగి పలు విషయాలు వెల్లడించారు. 'ఒకే కుటుంబంలోని సభ్యుల ఖాతాలు లేదా అనుబంధ కంపెనీల ఖాతాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా మా కస్టమర్లకు చాలా బెనిఫిట్స్ లభించనున్నాయి. బీఓబీ పరివార్ అకౌంట్ సెగ్మెంట్‌లో కుటుంబ సభ్యులందరు ఫ్యామిలీ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ తో లాభపడతారు. దీంతో ప్రతి ఖాతాలో త్రైమాసిక సగటు బ్యాలెన్స్ ఉంచాల్సిన అవసరం ఉండదు. 115 ఏళ్ల బ్యాంక్ చరిత్రలో చూసుకుంటే ఒకే కుటుంబంలోని సభ్యులకు సేవందిస్తున్నాం. అర్హతలు ఇవే.. బ్యాంక్ ఆఫ్ బరోడా పరివార్ అకౌంట్ తీసుకోవాలంటే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు లేదా గరిష్ఠంగా 6 మంది తీసుకోవచ్చు. అందులో జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లలు, అత్తామామలు, మరదళ్లు, బావమర్దులు వంటి వారిని చేర్చుకోవచ్చు. అలాగే బీఓబీ పరివార్ కరెంట్ అకౌంట్ సెగ్మెంట్‌లో ప్రొప్రెయిటర్ షిప్, పార్ట్నర్ షిప్, ఎల్ఎల్‌పీ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు వంటి వాటికి అర్హత ఉంటుంది. అవన్నీ ఒక గ్రూప్ కంపెనీ లేదా సిస్టర్ కంపెనీగా ఉండాలి. ఇందులో మూడు రకాల అకౌంట్స్ ఉంటాయి. డైమండ్, గోల్డ్, సిల్వర్ ఖాతాలు ఉంటాయి. ఆయా ఖాతాలను బట్టి మినిమమ్ బ్యాలెన్స్ ఉంటుంది.సేవింగ్స్ అకౌంట్.. డైమండ్ ఖాతాకు రూ.5 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.2 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.50 వేలు ఆపైన ఉండాలి. కరెంట్ అకౌంట్ డైమండ్ ఖాతాకు రూ.10 లక్షలు, గోల్డ్ ఖాతాకు రూ.5 లక్షలు, సిల్వర్ ఖాతాకు రూ.2 లక్షలు ఉండాలి.

# ఈ అందగత్తె మోడల్ అనుకునేరు..



ఈశాన్య రాష్ట్రం మిజోరాం సహా తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరిగి.. మూడు చోట్ల బీజేపీ, ఓ చోట కాంగ్రెస్, మరోచోట ప్రాంతీయ పార్టీ అధికారంలోకి వచ్చాయి. మిజోరాంలో జెడ్‌పీఎం విజయం సాధించింది. ఆ పార్టీ నుంచి ఓ అందమైన అమ్మాయి ఎమ్మెల్యేగా గెలిచారు. జోరాం పీపుల్స్ మూమెంట్ పార్టీ తరపున 32 ఏళ్ల బారిల్ వన్నెసంగి గెలుపొందారు. ఆమె అతి చిన్న వయస్కురాలైన మరో రికార్డు క్రియేట్ చేశారు. మిజోరాం శాసనసభ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. మొత్తం 40 స్థానాలున్న మిజోరాంలో ఆ కూటమికి 27 సీట్లు దక్కాయి. ఇక, ఆ పార్టీ నుంచి రేడియో జాకీ 32 ఏళ్ల బారిల్ వన్నెహ్‌సాంగి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. దీంతో అత్యంత చిన్న వయస్కురాలైన మిజోరాం ఎమ్మెల్యేగా ఆమె రికార్డు సృష్టించారు. ఐజ్వాల్ సౌత్-3 నియోజకవర్గం నుంచి వన్నెహ్‌సాంగి 1,414 ఓట్ల మెజార్టీతో ఎంఎన్ఎఫ్ అభ్యర్థిపై విజయం సాధించారు. మొత్తం ముగ్గురు మహిళలు విజయం సాధించగా.. వారిలో వన్నెహ్ ఒకరు. ఇన్‌స్టాగ్రామ్‌లో పాపులర్ అయిన రేడియో జాకీకి.. 2.5 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. మిజోరాం ఫలితాల తర్వాత ఆమె లింగ సమానత్వం గురించి గట్టిగా మాట్లాడారు. మహిళలు తమ అభిరుచి అనుగుణంగా ముందుకెళ్లాలని సాంగి సూచించారు. 'మనకు నచ్చినది, అభిరుచికి తగినది ఏదైనా చేయడం గురించి మన జెండర్ మనల్ని నిరోధించదని మహిళలందరికీ నేను చెప్పాలనుకుంటు న్నాను.. అది మనం మక్కువతో ఉన్నదాన్ని తీసుకోకుండా నిరోధించదు.. ఏ కమ్యూనిటీ లేదా సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా వారికి ఇదే నా సందేశం.. వాళ్లు ఏదైతేనే చేపట్టాలనుకుంటున్నారో వారు దాని కోసం మాత్రమే ముందుకెళ్లాలి' అని తెలిపారు. విజయంపై మాట్లాడుతూ.. 'మార్పు కోసం ఓటు వేసిన ప్రజలకు నా గెలుపును అంకితం చేస్తున్నాను.. రంగాల వారీగా అభివృద్ధిని తీసుకురాగల పాలనా మార్పును ప్రజలు కోరుకున్నారు.. కాబట్టి, మాకు అనుకూలంగా ఓట్లు వేసిన ప్రజలందరికీ నేను ఈ విజయాన్ని ఆపాదిస్తాను.. వ్యక్తిగత ప్రయోజనాలు, బంధుప్రీతి, అవినీతికి దూరంగా ఉండి రాష్ట్ర అభివృద్ధి, అభివృద్ధి కోసం ఉమ్మడి సాధనలో అందరూ ముందుకు వచ్చి మాతో చేతులు కలపాలని నేను కోరుతున్నాను. నిజాయితీగా, నిక్కచ్చిగా ఉండండి' అని ఆమె పిలుపునిచ్చారు. ఇక, షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన వన్నెహ్‌సాంగి.. టీవీ ప్రజెంటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రాజకీయాల్లోకి వచ్చి మున్సిపల్ ఎన్నికల్లో తొలిసారి పోటీచేశారు. ఐజ్వాల్ సిటీలో ఓ స్థానం నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. ఈ ఎన్నికల్లో జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరఫున ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. కాగా, మిజోరాం ఎన్నికల్లో పోటీ చేసిన 174 మంది అభ్యర్థుల్లో 16 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. వీరిలో ఇద్దరు రెండు నియోజకవర్గాల్లో పోటీ చేయడంతో 18 స్థానాల్లో మహిళా అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడ్డారు.

# ఇంట్లోనే కూర్చుని సంపాదన అంటే నమ్మొద్దు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



భారత పౌరులకు ఆర్థికంగా నష్టం చేకూర్చేలా, భారతీయుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించేలా పలు మొబైల్ యాప్‌లు ఉన్నాయని, అందుకే వాటిపై నిషేధం విధించాలని నిర్ణయించామని ఈ ఏడాది మొదట్లో కేంద్రం తెలిపింది. ఇందులో భాగంగా 232 యాప్‌లను నిషేధించింది. వీటిలో బెట్టింగ్ యాప్‌లు కూడా ఉన్నాయి. కాగా, పార్ట్-టైమ్ ఉద్యోగాల పేరుతో జనాలను నిలువునా దోచుకుంటున్న పలువురి కేటుగాళ్ల ఆటకట్టించేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది కేంద్ర ఐటీ శాఖ.

వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న వెబ్‌సైట్లపై చర్యలకు ఉపక్రమించింది. కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కుపైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటీ సమాచార ప్రసార శాఖ నిషేధించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ వెబ్‌సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని అందులో పేర్కొంది.

వ్యవస్థీకృతంగా అక్రమ పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై హెూం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (%×4జ%) విభాగం రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే గతవారం ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి.. వాటిని తక్షణమే నిషేధించాలని సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కి పైగా వెబ్‌సైట్లపై నిషేధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ సైట్లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నారని వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాట్ మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు గుర్తించింది. ఆర్థిక మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీ, విదేశీ ఏటీఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీల్యాండరింగ్‌కు పాల్పడుతున్నట్లు తాము గుర్తించామని ఐటీశాఖ పేర్కొంది. అయితే, నిషేధించిన వెబ్‌సైట్ల వివరాలను మాత్రం కేంద్రం వెల్లడించలేదు.


ఈ సందర్భంగా పార్ట్‌టైం జాబ్‌లు పేరుతో జరుగుతున్న మోసాలపై కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు చేసింది. 'ఇంట్లోనే కూర్చుని సంపాదన' వంటి ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు ఆకట్టుకుంటారని, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులను ఎక్కువగా టార్గెట్ చేస్తారని తెలిపింది. 'అలాంటి ప్రకటన క్లిక్ చేయగానే.. వారి ఏజెంట్లు వాట్సప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాల్లో వినియోగదారులతో మాట్లాడుతారు. వీడియోలు లైక్ చేయడం, సబ్‌స్క్రైబ్ చేయడం, రేటింగ్ ఇవ్వడం వంటి టాస్క్‌లు చేసి ఇంట్లోనే కూర్చుని డబ్బు సంపాదించొచ్చు అంటూ బుట్టలో వేసుకుంటారు. ముందు కొంత కమిషన్ ఇచ్చి.. ఆ తర్వాత లాభాల ఆశజూపి పెట్టుబడి మోసాలకు పాల్పడుతారు' అని కేంద్రం తెలిపింది. ఇలాంటి మోసాల పట్ల జనం చాలా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయొద్దని సూచించింది.ఇటీవల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ మహాదేవ్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడుతోన్న 22 యాప్‌లు, వెబ్‌సైట్లను కేంద్రం నిషేధం విధించిన విషయం తెలిసిందే. వాటిలో మహదేవ్, రెడ్డీఅన్నప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి. ఈ ఏడాది తొలినాళ్లలో చైనా సహా 230కిపై యాప్‌లు, వెబ్‌సైట్‌లను నిషేధించింది.

# దేశంలోని మెజార్టీ హత్యల వెనుక ప్రధాన ఉద్దేశాలివే..

జాతీయ నేర గణాంకాల విభాగం గతేడాది దేశంలో జరిగిన హత్యలు, ప్రమాదాలు సహా పలు నేరాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. ముందు రెండేళ్లతో పోల్చితే గతేడాది హత్య కేసులు తగ్గడం సానుకూల అంశం. అయితే, దేశంలో జరుగుతున్న హత్యల వెనుక సాధారణ ఉద్దేశాలే అధికంగా ఉన్నాయని చెప్పింది. తర్వాతి స్థానంలో వ్యక్తిగత వైరం, అక్రమ సంబంధాలు, ప్రేమ వ్యవహారాలు వంటవి ఉన్నట్టు నివేదిక తెలిపింది.

దేశంలో జరుగుతున్న హత్యల వెనుక అత్యంత సాధారణ కారణాలను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్బీ) తాజా నివేదిక వెల్లడించింది. గతేడాది దేశంలో 28,522 హత్య కేసులు నమోదుకాగా.. రోజువారీ సగటు 78గా ఉందని తెలిపింది. అయితే, 2020,2021 సంవత్సరాలతో పోల్చితే హత్య కేసులు తగ్గడం కాస్త ఊరట కలిగించే అంశం. క్రైమ్ ఇన్ ఇండియా 2022 నివేదిక ప్రకారం.. 2021లో 29,272, 2020లో 29,193 కేసులు నమోదయ్యాయి. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంది. గతేడాది అక్కడ 3,491 ఎఫ్ఐఆర్‌లు నమోదుకాగా.. తర్వాతి బిహార్ (2,930), మహారాష్ట్ర (2,295), మధ్యప్రదేశ్ (1,978), రాజస్థాన్ (1,834), పశ్చిమ్ బెంగాల్ (1,696) నిలిచాయి.

అత్యల్పంగా సిక్కిమ్‌లో 9, నాగాలాండ్ 21,



మిజోరాం 31, గోవా 44, మణిపూర్‌లో 47 కేసులు నమోదయ్యాయి. కేంద్రపాలిత ప్రాంతాల విషయానికి వస్తే ఢిల్లీలో 509 హత్య కేసులు నమోదుకాగా.. జమ్మూ కశ్మీర్ (99), పుదుచ్చేరి (30), చండీగఢ్ (18), దాద్రానగర్ హవేలీ, డామన్ దయ్యూ (16), అండమాన్ నికోబార్ దీవులు (7), లడఖ్ (5), లక్షద్వీప్ (0)గా ఉన్నాయి. హత్యకు గురైనవారిలో 95.4 శాతం మంది 20 దాటిన పెద్దవాళ్లే. మొత్తం బాధితుల్లో 8,125 మంది మహిళలు కాగా, పురుషులు 70 శాతం మంది ఉన్నారు. గతేడాది హత్యకు గురైన వారిలో తొమ్మిది మంది థర్డ్ జెండర్లు కూడా ఉన్నారు. 2022లో అత్యధిక హత్య కేసుల్లో 9,962 కేసులతో 'వివాదాలే' కారణమని డేటా వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా 1,130 కేసులు కాగా.. తర్వాతి తమిళనాడు (1,045), బీహార్ (980), మధ్యప్రదేశ్ (726), ఉత్తరప్రదేశ్ (710) వివాదాల కేసులు నమోదయ్యాయి.

గతేడాది వివాదాల తర్వాత 'వ్యక్తిగత పగ లేదా శత్రుత్వం' కారణంగా జరిగిన హత్య కేసులు ( 3,761) ఉన్నాయి. ఈ జాబితాలో బీహార్ (804), మధ్యప్రదేశ్ (364), కర్ణాటక (353) అగ్రస్థానంలో నిలిచాయి. %చీజ=దీ% డేటా ప్రకారం వరకట్నం, క్షుద్రపూజలు, నరబలి మత, కులతత్వం, రాజకీయ కారణాలు, వర్గ వైరుధ్యం, పరువు హత్య, ప్రేమ వ్యవహారాలు ఇతర ఉద్దేశాలు ఉన్నాయి. కుటుంబ వివాదాలు, అక్రమ సంబంధాలు, తీవ్రవాదం/ తిరుగుబాటు, దోపిడీలు, ముఠా వైరం, ఆస్తి/ భూమి తగాదాలు, చిన్న చిన్న తగాదాలు కూడా 2022లో హత్యలకు కారణమయ్యాయి. ప్రధాన



నగరాల విషయానికి వస్తే అత్యధిక హత్యలతో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా.. తర్వాత ముంబయి ఉన్నాయి. సురక్షిత నగరాల్లో కోల్‌కతా, పుణే, హైదరాబాద్ నిలిచాయి.

# బికెయంయు రాష్ట్ర సదస్సుకు కదిలిన వ్యవసాయ కూలీల దండు

**ఉత్తేజిత న్యూస్ జనవరి 10 సి.బెళగల్**




ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జరిగిన బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లడం జరిగింది. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కదిలారు.సి బెళగల్ మండలంలోని పోలకల్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు హనుమంతు,సిపిఐ నాయకులు తరలివెళ్లి రాష్ట్ర సదస్సును జయప్రదం చేశారు.ఏపీ వ్యవసాయ గ్రామశాఖలు గల గ్రామాల నుండే ఆటోలకు బికెఎంయు బ్యానర్లను కట్టుకొని కదిలిరావడం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. నియోజవర్గం నుండి తరలివచ్చిన 60 మంది వ్యవసాకార్మికులతో పెంచికలపాడు గ్రామ శివార్లల్లో జాతీయ ఉపాధి హామీ చట్టంను తీసేసి జిరాంజి పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు రోజుకు కనీస వేతనం రూ 800/ చెయ్యాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 200 రోజులు ఉపాధిహామీ పథకంలో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,పోలకల్ నాయకులు హనుమంతు,రాజు,ఇమనేయులు చక్రవళి రాకెట్ మహిమ తదితరులు పాల్గొన్నారు.

# రూ6 లక్షలతో గ్రామలో వివిధ అభివృద్ధి పనులు

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచేర్ల మండల పరిధిలోని బుగ్గానపల్లె తాండ గ్రామంలోఎస్ డబ్ల్యూ పిసి షెడ్,కాలువలకు,కాల్వర్టలకు ఏర్పాటు కోసం గ్రామ తెదేపా నాయకులు చంద్ర,బాలాజీ నాయక్,లు సమస్యలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన ఎమ్మెల్యే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్,కు రూ5.50 లక్షలు కాలువలకు కాల్వర్టులకు రూ1.20లక్ష మంజూరు చేశారు.వాటితో గ్రామంలోఅభివృద్ధి జరిగిందని గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

# "సంక్రాంతి సంబరాలకు రంగుల జాతర బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు"

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జనవరి 10**




మన గ్రామీణ సంస్కృతికి ప్రాణమైన ముగ్గుల కళను పరిరక్షిస్తూ, సంక్రాంతి పండుగ శుభసందర్భాన్ని మరింత ఆనందంగా మలిచే ఉద్దేశంతో బుట్టా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వైభవోపేతంగా ముగ్గుల పోటీలు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడుతున్నాయి.ఈ పోటీల ద్వారా తర తరాలుగా కొనసాగుతున్న సంప్రదాయ ముగ్గుల కళకు గౌరవం కల్పించడం, మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించడం, సంక్రాంతి పండుగ సంబరాలను ప్రజల మధ్య మరింత ఉత్సాహంగా జరుపుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కార్యక్రమ వివరాలు.తేదీ: 13-01-2026సమయం: ఉదయం 10.00 గంటలకుస్థలం: బుట్టా ఫౌండేషన్ వారి కార్యాలయం, శిల్ప ఎస్టేట్, ఎమ్మిగనూరు కావున ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలందరూ, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, తమ కళా ప్రతిభను ప్రదర్శిస్తూ, ఈ సంక్రాంతి వేడుకలను మరింత ఘనంగా విజయవంతం చేయవలసిందిగా బుట్టా ఫౌండేషన్ వారు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు. ఆకర్షణీయమైన నగదు బహుమతులు మొదటి బహుమతి -- ?20,000/-రెండవ బహుమతి -- ?15,000/- మూడవ బహుమతి -- ?10,000/-మీ అమూల్యమైన హాజరు, చురుకైన భాగస్వామ్యం ఈ కార్యక్రమ విజయానికి దోహదపడుతుందని ఆశిస్తూసంప్రదుంచవలసిన నెంబర్లు: 9885299100 9848644999 8297313664 9440251340బుట్టా ఫౌండేషన్ వారి కార్యాలయం,శిల్పా ఎస్టేట్,ఎమ్మిగనూరు.

# ఎమ్మిగనూరు నుండి గూడూరు కు వెళ్లే రోడ్డు డబల్ రోడ్డు వేయాలి

RPSF,RAVF RUSF విద్యార్థి సంఘాల డిమాండ్లి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జనవరి 10**





ఎమ్మిగనూరు నుండి గూడూరుకి వెళ్లే గుంతలు గుంతలు పడ్డ రహదారిని డబల్ రోడ్డు వేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఆఫ్రిద్ రఘునాథ్ కృష్ణ ఖాజా ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి గూడూరు వైపు కర్నూలుకు వెళ్లేటటువంటి రహదారి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని రోడ్డు వేసి దాదాపుగా నాలుగేళ్లు పైగానే గడవడం జరుగుతుంది అన్ని అప్పటినుండి ఇప్పటివరకు అడపాదడపా మరమ్మత్తులు వేస్తూ కాంట్రాక్టర్లు ప్రభుత్వం ఆ రోడ్డుకి కేటాయించినటువంటి నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందని వారు వేసినటువంటి ప్యాచీలు కనీసం రెండు లేదా మూడు నెలల లోపే భారీగా గుంతలు పడడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిసర ప్రాంత గ్రామాలు ప్రజలు ప్రమాదాలతో అత్యవసర పరిస్థితుల్లో ఎమ్మిగనూరు పట్టణానికి చేరాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వచ్చేటటువంటి పరిస్థితి కనబడుతుంది ఇదే కాకుండా రోడ్లు గుంటలు గుంటలుగా పడడం వలన ఉదయం 7 8 గంటలకు రావాల్సినటువంటి బస్సులు కూడా 10 11 గంటలకు రావడం వలన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారని వారు అన్నారు కావున అధికారులు దీనిపైన స్పందించి టూ డబుల్ రోడ్డుగా వేసే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటా మని వారు హెచ్చరించారు

# వసంత పంచమిని ఘనంగా నిర్వహించాలి




**అన్ని శాఖ అధికారులు భక్తులకు వసతులు కల్పించాలి**ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 10 :**

వసంత పంచమి మహోత్సవ సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి శ్రీశైలం దేవస్థానం ఆధ్వర్యంలో 23-01-2026న నిర్వహించ బోయే వసంత పంచమి మహోత్సవ కార్యక్రమ సమన్వయ సమావేశంలో పాల్గొని అన్ని శాఖల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసంత పంచమి ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త, శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు,ఆర్ డివో లు మాట్లాడుతూ వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి నాడు జరుపబడును. దీనిని శ్రీ పంచమి అని మదన పంచమి అని కూడా అంటారు. మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజు.ఈ పండుగ యావత్ భారతదేశంలో విశేషముగా జరుపుకుంటారు. ఈ రోజు సరస్వతి దేవికి పూజ,దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించి సుఖ సంతోషాలు సిద్ధిస్తాయని అన్నారు. ముఖ్యంగా భక్తులకు అమ్మవారి దర్శనం, వాటర్, భోజన వసతులకు ఇలాంటి లోటు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ నారాపురెడ్డి, సర్పంచ్ శేఖర్, ఇతర గ్రామ మరియు మండల నాయకులు, కార్యకర్తలు అధికారులు, పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు





**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 10:**

బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు నందికొట్కూరు పట్టణంలోని

బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని, రంగురంగుల ముగ్గులతో కళాశాల ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు.పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.ప్రథమబహుమతి (రూ. 1000/-) సారిక (బీకాం విభాగం), ద్వితీయ బహుమతి (రూ. 700/-): హేమలత (ఫైనల్ ఇయర్, బి.ఎస్సీ కంప్యూటర్స్). తృతీయ బహుమతి: లిఖిత (సెకండ్ ఇయర్, బి.ఎస్సీ కంప్యూటర్స్). అంతేకాకుండా, 4 నుండి 10వ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగింది.ముఖ్య అతిథులు మరియు న్యాయ నిర్ణేతలు:ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కళాశాల డైరెక్టర్ సరళా దేవి , శ్లోక స్కూల్ ప్రిన్సిపాల్ కవితా మేడం మరియు కరస్పాండెంట్ శ్రీదేవి వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి , కరస్పాండెంట్ వివన్ సత్యనారాయణ , డైరెక్టర్ రమేష్ రెడ్డి , మరియు ప్రిన్సిపాల్ జి.ఎం. మన్సూర్ అహ్మద్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిలే నిరాహార దీక్ష 7వ రోజు ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీకి సంపూర్ణ మద్దతు తెలియజేసిన ఏపీ ఎమ్మార్పీఎస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు జనవరి 10**



ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించకపోతే ప్రజా ప్రతినిధుల ఇండ్లు ఆఫీసులు ముట్టడిస్తాం నాగేష్ మాదిగ ఎమ్మిగనూరు ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎ వి ు మ గ ఁ న ా ం ఁ ు నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 7వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు మద్దతుగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఈరోజు సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది దీక్షలో భాగంగా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు వ ా ట ్ల డ ఁ ు త ఁ ా ఎమ్మిగనూరును జిల్లా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆలోచన చేసి ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఎమ్మిగనూరు లో దాదాపు 2000 నుండి 3000 ఎకరాల దాకా ప్రభుత్వ భూములే ఉన్నాయి. కాబట్టి అభివృద్ధికి చాలా తొందరగా వేగంగా పూనుకుంటుందని తెలియజేశారు. అలాగే ఐదు నియోజకవర్గాలను కూడా అభివృద్ధి చేయాలని నెపంతో ఏ ఒక్క ప్రాంతం కూడా వెనకబడకూడదని ఉద్దేశంతోనే ఈ రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది కాబట్టి ఈ ఐదు నియోజకవర్గ ప్రజలందరూ ఆలోచన చేసి ఎమ్మిగనూరు జిల్లా కోసం ప్రజలు అందరూ, రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లు ఆఫీసులు ముట్టడిస్తామని మాట్లాడారు ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ మరియు అన్ని ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం గారి దృష్టికి తీసుకుపోతామని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగఎమ్మిగనూరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు నాగేష్ మాదిగఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి విజయ్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ఉప అధ్యక్షులు సురేష్ మాదిగపెద్దకడబూరు మండలం అధ్యక్షులు హెచ్ ఆశీర్వాదంపెద్దకడబూరు మండలం ప్రధాన కార్యదర్శి రాజేష్చిన్నతుంబలం గ్రామ కార్యదర్శి బసవరాజుకందనాతి ఈరన్న గ్రామ అధ్యక్షులు నరసన్న ఉపాధ్యక్షులు, దేవదాసు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇడ్కో ఇల్లు ఎమ్మెల్యే పరిశీలించారు



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జనవరి 10 పట్టణంలోని సోగనూరు రోడ్డు వద్ద టిడ్కో ఇళ్లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పరిశీలించారు. సంక్రాంతి పండుగ తర్వాత లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక



# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు



పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయలు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజీలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు

అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

### మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్యం మా లక్ష్యం

### వైద్యారోగ్య శాఖ అధికారుల వర్క్‌షాపులో మంత్రి సత్యకుమార్



విజయవాడ: ఆరోగ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల సూపరింటెండెంట్‌లు, బోధనాస్పత్రుల ప్రిన్సిపాళ్లతో మంత్రి.. ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. మెరుగైన ఆరోగ్య సేవలు, నాణ్యమైన వైద్య, విద్య అందించాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య రంగంలో ప్రతికూలతలు ఎదుర్కొంటూనే సేవలందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఓపీ, ఐపీ, ఇతర సేవలు గతంతో పోలిస్తే 12శాతం పెరిగాయని చెప్పుకొచ్చారు. రోగులు అధిక శాతం ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా చేయగలిగామని వ్యాఖ్యానించారు. డాక్టర్లు, మందులు, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. కింది స్థాయిలో 28శాతం అవినీతి ఉందని తెలుస్తోందన్నారు. పారిశుధ్యంలో ఇంకా మార్పు రావాల్సి ఉందని తెలిపారు. బోధనాస్పత్రుల్లో అనుమతించిన బెడ్లు 500 వరకూ ఉంటున్నాయని వివరించారు. ఆస్పత్రుల్లో రోగులకు సరిపడా మంచాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మార్పులు రావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో వైద్య సేవలు అందుబాటులోకి రావాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ ఐడీ జనరేట్ చేసేలా చూడాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. చాలాచోట్ల ఎఫ్ఎంఓలు లేకపోవడం ప్రధాన అంశంగా కనిపిస్తోందని అన్నారు. సూపరింటెండెంట్‌లు, అడ్మినిస్ట్రేషన్ మధ్యలో సరైన కోఆర్డినేషన్ ఉండట్లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అనంతపురంలోని ఆస్పత్రుల్లో చాలా అంశాల్లో లోపాలు తన దృష్టికి వస్తుంటాయని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సూపరింటెండెంట్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రిడిక్టివ్, ప్రివెంటివ్ వెల్‌నెస్ వైపు ప్రభుత్వ వైద్యులు అందరూ ఆలోచించాలని కోరారు. ఆరు నెలలు సెకండరీ ఆస్పత్రుల్లో, ఆరు నెలలు బోధన ఆసుపత్రుల్లో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సొంతూళ్లలో పని చేయాలని చూసేవారు అటెండెన్స్ తప్పించుకోవాలని చూస్తున్నారని అన్నారు. కొత్త బోధనాస్పత్రులకు ఇంకా నిర్మాణమే మొదలవలేదని చెప్పుకొచ్చారు. ÷ఎఎఓ÷ూని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీగా చేయాలంటే రూ.1000 కోట్లు కావాలని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఏమీ చేయలేదని.. ఇవాళ అన్నీ కావాలంటే కొంత సమయం పడుతుందని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలంటే ప్రధాన భూమిక డాక్టర్లదేనని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

మూడు నెలల్లో ఆస్పత్రుల పరిస్థితి మారాల్సి ఉందని ఏపీ వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ సౌరభ్ గౌర్ సూచించారు. ఆరు నెలల్లో అత్యుత్తమ ఆస్పత్రులుగా మారాలని పేర్కొన్నారు. సంజీవనిలో పౌరులకు ఇచ్చే సేవలు తెలియాలని చెప్పుకొచ్చారు. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు లక్షకు పైగా రోగులు వస్తారని అన్నారు. ఆక్సిజన్ సప్లై, ఇతర సదుపాయాలు ప్రైవేటు సెక్టార్ నుంచి వినియోగిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ విషయంలోనూ ప్రైవేటు ఆస్పత్రులు పని చేస్తున్నాయని వివరించారు. ఏపీ వ్యాప్తంగా మొత్తం ఆస్పత్రుల్లో ఇప్పటి వరకూ.. 144శాతం ఔట్ పేషెంట్ సేవలు అందించామని చెప్పారు. ఈ నెలాఖరులోగా అన్ని రకాల స్థాయిల్లోని ఉద్యోగులకు ప్రామోషన్లు కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 140శాతం సర్జరీలు మన ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగాయని వివరించారు. పిల్లల డెలివరీలు అన్ని ఆస్పత్రుల్లో పెంచాల్సి ఉందని తెలిపారు. ఎబిహెచ్ఎ యాప్ పూర్తి స్థాయిలో డౌన్ లోడ్ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటి వరకూ 96శాతం మంది యాప్‌ను డౌన్‌లోడ్ చేశారని వెల్లడించారు. మరమ్మతులు చేయాల్సిన పరికరాలను వెంటనే చేయించాలని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. పారిశుధ్యం, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, వీల్ చైర్లు, స్ట్రెచర్లు, పడకలు.. అన్నీ మారాలని సౌరభ్ గౌర్ సూచించారు.

## కోల్‌కతాలో ఇడి దాడులకు నిరసన



హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టిఎంసి ఆందోళన

న్యూఢిల్లీ: కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్స్టలెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా? నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి? ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ

లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

## సంక్రాంతి రద్దీ ఒత్తిడి తగ్గించే యత్నం

### సజావుగా వాహనాల రాకపోకలు

### ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పోలీస్ యంత్రాంగం

### డ్రోన్ల తో నిరంతర పర్యవేక్షణ

నల్లగొండ: సంక్రాంతి సమీపిస్తున్న వేళ విజయవాడకు, ఇటు హైదరాబాద్‌కు రద్దీ పెరిగే అవకాశాలు ఉండడంతో అధికారులు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మీదుగా హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు భారీ సంఖ్యలో వాహనాలు వెళ్లే అవకాశం ఉంది. టోల్ గేట్లు, జాతీయ రహదారిపై వంతెనల నిర్మాణం తదితరాలతో ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు ప్రణాళికలను రూపొందించారు.

హైదరాబాద్ నుంచి గుంటూరు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద నల్గొండ, మిర్యాలగూడ, పిగుడురాళ్ల మీదుగా దారి మళ్లిస్తారు. రాజమండ్రి-విశాఖపట్నం: నకిరేకల్ మీదుగా అర్వపల్లి, మరిపెడ బంగ్లా, ఖమ్మం మీదుగా మళ్లిస్తారు. అక్కడ సమస్య ఉంటే టేకుమట్ల నుంచి ఖమ్మం జాతీయరహదారి మీదుగా రాజమండ్రి వైపునకు పంపిస్తారు.

హైదరాబాద్-విజయవాడ: టేకుమట్ల డైవర్షన్‌ను ఎత్తివేయనున్నారు. టేకుమట్ల నుంచి ఖమ్మం జాతీయ రహదారికి వెళ్లి యూ టర్న్ తీసుకొని తిరిగి సూర్యాపేట వైపునకు రావల్సి ఉండగా.. జాతీయ రహదారిపై సరాసరి వాహనాలు వచ్చే విధంగా తాత్కాలిక రహదారిని నిర్మించారు.

ఖమ్మం-హైదరాబాద్: రాయినిగూడెం వైపునకు వచ్చి యూటర్న్ తీసుకోవల్సి ఉండగా.. చివ్వెంల, ఐలాపురం వద్ద దారి మళ్లించి సూర్యాపేట మీదుగా సరాసరి హైదరాబాద్ వెళ్లే విధంగా ప్రణాళికలను రూపొందించారు. సూర్యాపేట జిల్లా పోలీసులు ఈ ఏడాది జాతీయ రహదారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయనున్నారు. ఎక్కడైనా వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోతే..వెంటనే తగిన చర్యలు చేపడతారు. సూర్యాపేట గ్రామీణం, సూర్యాపేట, మునగాల, కోదాడ, కోదాడ గ్రామీణ సీఐల ఆధ్వర్యంలో పండగకు ముందు, ఆ తర్వాత ఐదేసి రోజులు సిబ్బంది నిరంతరం ట్రాఫిక్‌ను పర్యవేక్షించనున్నారు. క్రేన్లు, అంబులెన్సులు, టోయింగ్ వాహనాలను సిద్ధం చేశారు. నాలుగు హైవే పెట్రోలింగ్ వాహనాలు

గస్తీ కొనసాగనుంది. జిల్లా వ్యాప్తంగా 24 బ్లాక్ స్పాట్లను గుర్తించారు. వీటితోపాటు ప్రమాదకర క్రాసింగ్‌ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీసీ టీవీ కెమెరాలను, సైన్ బోర్డులు, విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. వేగ నియంత్రికలను, బారికేడ్లను తొలగించారు. గుంతలు పడిన చోట మరమ్మతులు చేపట్టారు. అయితే వాహనదారులకు తొందరపాటు సరికాదని, ప్రతి ఒక్కరూ వేగ నియంత్రణ పాటించాలని పోలీసులు సూచించారు. సంక్రాంతిని ఆనందంగా జరుపుకొని తిరిగి సురక్షితంగా గమ్యస్థానం చేరేందుకు నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని వివరించారు.

## ఎసిబికి చిక్కిన పంచాయితీ కార్యదర్శి

## లంచం తీసుకుంటుండగా పట్టివేత

సూర్యపేట: జిల్లాలో పంచాయతీ కార్యదర్శి ఒకరు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి శుక్రవారం రూ.6 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. గ్రామస్థుడు ఒకరు కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నంబర్ కేటాయించాలని కార్యదర్శి బర్‌పాటి కృష్ణాను సంప్రదించాడు. అతను లంచం డిమాండ్ చేయడంతో దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వ్యూహం ప్రకారం రూ.6 వేలు తీసుకుంటూ పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం నాంపల్లి ఏసీబీ కోర్టు అడిషనల్ స్పెషల్ జడ్జి ఎదుట హజరు పరిచారు.వరుసగా గత నాలుగు రోజుల నుంచి ఏసీబీ అధికారులు మొత్తం 7 గురు ప్రభుత్వ అధికారులను లంచం తీసుకుంటూ పట్టుకున్నారు. నిన్న వనపర్తిలో పౌరసరఫరాల మేనేజర్ జగన్ మోహన్ అవినీతి నిరోధక అధికారులకు చిక్కాడు. గురువారం అతడు రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈనెల 7న వరంగల్ కేయూసీ సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్ ను అదే రోజు రంగారెడ్డి జిల్లాలో నందిగామమండలానికి ఎంపీడీవో, ఎంపీవో పంచాయతీ కార్యదర్శిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని బొగ్గుకుంట ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆకవరం కిరణ్‌కుమార్ రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు.



## వడోదరలో కొత్తగా నిర్మించిన
# కోటాంబి స్టేడియం

టీమిండియా 2026 కొత్త ఏడాదిని అదిరిపోయే క్రికెట్ వేటతో ప్రారంభించబోతోంది. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ జరగనుంది. ఈ వన్డే సిరీస్‌లో హైలైట్ ఏంటంటే.. తొలి మ్యాచ్ వడోదరలో కొత్తగా నిర్మించిన కోటాంబి స్టేడియంలో జరగబోతోంది. ఇది పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌కు వేదిక కావడం ఇదే మొదటిసారి. బరోడా క్రికెట్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ స్టేడియం విశేషాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వడోదర నగరం వెలుపల హరోద్-హలోల్ హైవే సమీపంలో నిర్మించిన కోటాంబి స్టేడియం భారత క్రికెట్ మ్యాప్‌లో సరికొత్త సెంటర్‌గా అవతరించింది. 2024 డిసెంబర్‌లో భారత్-వెస్టిండీస్ మహిళల మ్యాచ్‌తో ఈ స్టేడియం తన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఇప్పుడు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి హేమాహేమీలు ఈ గ్రౌండ్‌లో మొదటిసారి బరిలోకి దిగబోతున్నారు. సుమారు 29 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ స్టేడియం బయటి నుంచి చూడటానికి కలప మాదిరిగా ఎంతో అందంగా కనిపిస్తుంది. ఈ స్టేడియం కేవలం ఆట కోసమే కాదు, ఆటగాళ్ల ఫిట్‌నెస్, రికవరీ కోసం కూడా అధునాతన సౌకర్యాలను కలిగి ఉంది. ఇందులో ఒలింపిక్ సైజు స్విమ్మింగ్ పూల్, జకుజీ, ఐస్ బాత్, ఫిజియో రూమ్స్ ఉన్నాయి. ఆటగాళ్లు ప్రాక్టీస్ చేయడానికి ఇండోర్ నెట్స్, టర్ఫ్, సిమెంట్, ఆస్ట్రోటర్ఫ్ వికెట్లు అందుబాటులో ఉన్నాయి. మీడియా కోసం ప్రత్యేకంగా ఒక టవర్, భారీ బ్రాడ్‌కాస్ట్ కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. వర్షం పడితే మ్యాచ్ ఆగిపోతుందనే భయం ఇక్కడ లేదు. ఎందుకంటే గ్రౌండ్ అవుట్‌ఫీల్డ్‌ను ఇసుక ఆధారితంగా రూపొందించారు, ఇది నీటిని త్వరగా పీల్చేసుకుంటుంది. పిచ్‌లను కూడా నల్ల మట్టి, ఎర్ర మట్టితో విభిన్నంగా తయారు చేశారు. ఇది బౌలర్లకు, బ్యాటర్లకు సమానంగా సహకరిస్తుంది. ఇక ప్రేక్షకులకు వినోదం పంచడానికి 30,000 సీటింగ్ సామర్థ్యంతో పాటు, కార్పొరేట్ దిగ్గజాల కోసం 35 విలాసవంతమైన బాక్సులను సిద్ధం చేశారు. మీడియా నివేదికల ప్రకారం, ఈ భారీ స్టేడియం నిర్మాణానికి దాదాపు రూ.200 నుంచి రూ.215 కోట్లు ఖర్చయ్యాయి. 2015లో కేవలం రూ.200 కోట్లతో మొదలైన ఈ ప్రాజెక్ట్, అప్రోచ్ రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం అదనంగా మరో రూ.15 కోట్లు వెచ్చించాల్సి వచ్చింది. బరోడాలో ఉన్న పాత మోతీబాగ్ గ్రౌండ్ స్థానంలో ఇప్పుడు కోటాంబి స్టేడియం క్రికెట్ అభిమానులకు సరికొత్త చిరునామాగా మారింది. రాబోయే డబ్ల్యూపీఎల్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇక్కడే జరగనుండటం విశేషం.



# సెమీఫైనల్లో పీవీ సింధు..

గాయం నుంచి కోలుకొని కొత్త సీజన్‌లో తొలి టోర్నీ బరిలోకి దిగిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ 1000 టోర్నీలో సింధు సెమీఫైనల్ చేరింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ మధ్యఅబశ్రీశ్రీలోనే జపాన్ ప్లేయర్ అకానే యమగుచి గాయంతో తప్పుకోవడంతో సింధు సెమీస్‌కు దూసుకెళ్లింది. యమగుచి ఆట నుంచి తప్పుకోవడానికి ముందు సింధు 21-11తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో ప్రపంచ మూడో ర్యాంకర్ యమగుచితో ముఖాముఖి పోరును 15-12తో 18వ ర్యాంకర్ సింధు మెరుగుపర్చుకుంది. శనివారం జరిగే సెమీఫైనల్లో చైనా షట్లర్, రెండో సీడ్ వాంగ్ జియితో సింధు తలపడనుంది. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో సింధు 21-14, 22-20తో సుంగ్ షువో యున్(చైనీస్ తైపీ)పై విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-8, 21-13తో ప్రపంచ 9వ ర్యాంకర్ టొమోకా మియజకి(జపాన్)ను ఓడించింది. కేవలం 33 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను సింధు ముగించడం విశేషం. క్వార్టర్ ఫైనల్లో యమగుచి గాయం సింధుకు కలిసొచ్చింది.పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి పోరాటం క్వార్టర్స్‌లో ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 10-21, 21-23 తేడాతో ఎమ్ఎస్ ఫిక్రి-ఎఫ్ అల్ఫియాన్ జోడి చేతిలో ఓటమిపాలైంది.

# కెంద్రా లస్ట్‌తో విరాట్ కోహ్లీ..?



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతనికి భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. శత్రు దేశం పాకిస్థాన్‌లోనూ కోహ్లీ అంటే పడి చచ్చే అభిమాన గణం ఉంది. దాంతో కోహ్లీ తరుచూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. అయితే తాజాగా కెంద్రా లస్ట్ అనే అమెరికా శృంగార తార.. సోషల్ మీడియా వేదికగా విరాట్ కోహ్లీతో ఉన్న ఫోటోను పంచుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అనుకోకుండా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీని యూకేలో కలిసానని కెంద్రా లస్ట్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఫొటోను పంచుకుంది. ఈ పోస్ట్‌కు కెంద్రా లస్ట్.. 'అనుకోకుండా జరిగే సమావేశాలు ఎప్పుడూ అత్యుత్తమంగా ఉంటాయి. ఎంత గొప్ప స్ఫూర్తి, నిజంగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి'అనే క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో క్షణాల్లో వైరల్ కాగా.. ఇది ఫేక్ అంటూ అభిమానులు తేల్చేసారు. ఏఐ జనరెటేడ్ ఫొటో అని కామెంట్ చేస్తున్నారు. విరాట్ కోహ్లీ కుటుంబం లండన్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నప్పటికీ.. గత నెలరోజులుగా భారత్‌లోనే ఉన్నాడు. దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు భారత్‌కు వచ్చిన కోహ్లీ.. అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్దమవుతున్నాడు. అలాంటిది కోహ్లీని యూకేలో కెంద్రా లస్ట్ ఎలా కలిసిందని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్య కెంద్రా లస్ట్ తరుచూ ఏఐ జనరేటేడ్ ఫొటోలను పంచుకుంటుంది. ఇటీవల భారత బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, షారూఖ్ ఖాన్‌ను కలిసినట్లు ఏఐ జనరేటెడ్ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకొని వార్తల్లో నిలిచింది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న విరాట్ కోహ్లీ.. తనకు అచ్చొచ్చిన ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్నాడు. ఆదివారం వడోదర వేదికగా జరిగే తొలి వన్డేతో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున రెండు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ సెంచరీ, హాఫ్ సెంచరీ( 131, 77)తో రాణించాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు బాది 302 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.

## ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టి వైభవ్ సూర్యవంశీ వైపు



టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. జింబాబ్వే వేదికగా జరగనున్న అండర్-19 వరల్డ్ కప్ 2026 కోసం భారత జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. జనవరి 15న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన వేటను ప్రారంభించనుంది. అయితే ఈ టోర్నీలో వైభవ్ ఒక భారీ లక్ష్యాన్ని తన కళ్లముందు ఉంచుకున్నాడు. అదే మిషన్ 607. ఈ సంఖ్య వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటో తెలిస్తే మీరు షాక్ అవుతారు.అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆయిన్ మోర్గాన్ పేరిట ఉంది. మోర్గాన్ 2004 మరియు 2006లో ఐర్లాండ్ తరపున ఆడి మొత్తం 606 పరుగులు చేశాడు. అయితే వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఆ రికార్డును అధిగమించి 607 పరుగులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మోర్గాన్ ఈ ఘనతను రెండు వరల్డ్ కప్ లలో సాధించగా, వైభవ్ మాత్రం తన అద్భుత ఫామ్‌తో ఈ ఒక్క టోర్నీలోనే ఆ మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. ఇది వినడానికి కష్టంగా అనిపించినా, వైభవ్ బాదుడు చూస్తుంటే అది అసాధ్యమేమీ కాదనిపిస్తోంది.ఇటీవల జరిగిన సౌతాఫ్రికా పర్యటనలో వైభవ్ సూర్యవంశీ చెలరేగిపోయాడు. ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తూ టీమిండియాకు 3-0తో వన్డే సిరీస్‌ను అందించాడు. బౌలర్ ఎవరైనా సరే ఏమాత్రం కనికరం లేకుండా స్టేడియం బయటకు పంపడమే వైభవ్ స్టైల్. అదే ఊపును ఇప్పుడు వరల్డ్ కప్ లో కూడా కొనసాగించాలని కోరుకుంటున్నాడు.



# రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర శతకం

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికవ్వని రుతురాజ్ గైక్వాడ్.. తన బ్యాట్‌తోనే సెలెక్టర్లకు సమాధానమిచ్చాడు. విధ్వంసకర శతకంతో చెలరేగి వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'నీ అవ్వ నన్నే తప్పిస్తారా?' అని బౌలర్లను శతక్కొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గురువారం గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర సెంచరీతో అరాచకం సృష్టించాడు. తద్వారా లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 20 శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్ ఆల్‌టైమ్ రికార్డ్‌లను బద్దలుకొట్టాడు.శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ గాయాల నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న రుతురాజ్ గైక్వాడ్.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో నాలుగో స్థానంలో బరిలోకి దిగాడు. తొలి వన్డేలో విఫలమైనా..రెండో వన్డేలో సెంచరీతో చెలరేగాడు. మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే గిల్, అయ్యర్ అందుబాటులోకి రావడంతో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ నుంచి రుతురాజ్ ఉద్వాసనకు గురయ్యాడు.ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. రాబిన్ ఊతప్ప అయితే.. భారత సెలెక్టర్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై, ఢిల్లీ, పంజాబ్ ఆటగాళ్లకే భారత జట్టులో సుస్థిరం స్థానం ఉంటుందని, రుతురాజ్‌కు అన్యాం జరిగిందని మండిపడ్డాడు.రుతురాజ్ గైక్వాడ్ మాత్రం సెలెక్టర్ల నిర్ణయంపై స్పందించలేదు. మౌనంగా తన బ్యాట్‌తోనే వారికి దిమ్మతిరిగే బదులిచ్చాడు. గోవాతో మ్యాచ్‌లో 2 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న మహారాష్ట్రను రుతురాజ్ సెంచరీతో ఆదుకున్నాడు. 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో మహారాష్ట్ర 249 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసి 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది రుతురాజ్ గైక్వాడ్‌కు 20వ లిస్ట్-ఏ సెంచరీ.అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రుతురాజ్ నిలిచాడు. 95 ఇన్నింగ్స్‌ల్లోనే అతను ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ, బాబర్ ఆజామ్ రికార్డులను బద్దలు కొట్టాడు. 131 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌ల్లో బాబర్ ఆజామ్ 20 శతకాలు నమోదు చేయగా.. కోహ్లీ 143 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు అందుకున్నాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 50 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక సగటు కలిగిన బ్యాటర్‌గా రుతురాజ్ గైక్వాడ్ నిలిచాడు. అతని సగటు 58.83 కాగా.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ బెవాన్ 57.86 సగటుతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తన సత్తా నిరూపించుకున్నా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయాల్సిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మిడిలార్డర్‌లో అతను స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతాడని, అతన్ని జట్టులో కొనసాగించాల్సిందని అభిప్రాయపడ్డాడు.

## శ్రీలంక బ్యాటింగ్ కోచ్‌గా విక్రమ్ రాథోడ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందు శ్రీలంక క్రికెట్ బోర్డు తమ జట్టు కోచింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా శ్రీలంక నూతన బ్యాటింగ్ కోచ్‌గా భారత మాజీ బ్యాటింగ్ విక్రమ్ రాథోడ్‌ను నియమించింది. ఇప్పటికే శ్రీలంక ఫీల్డింగ్ కోచ్‌గా భారత మాజీ ఫీల్డింగ్ కోచ్ ఆర్ శ్రీధర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. తాజాగా విక్రమ్ రాథోడ్ ఈ జాబితాలో చేరాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టులో విక్రమ్ రాథోడ్, ఆర్ శ్రీధర్ భాగంగా ఉన్నారు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు అసిస్టెంట్ కోచ్‌గా వ్యవహరిస్తున్న విక్రమ్ రాథోడ్ జనవరి 15న శ్రీలంక జట్టులో బ్యాటింగ్ కోచ్‌గా చేరనున్నాడు. విక్రమ్ రాథోడ్ 2019 నుంచి 2024 వరకు భారత జట్టు బ్యాటింగ్ కోచ్‌గా సేవలందించాడు. ఆ సమయంలో భారత్ వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ చేరడంతో పాటు ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 గెలిచింది.

# ఎప్పటికీ రోహితే నా కెప్టెన్! ఐసీసీ ఛైర్మన్ జై షా



టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఐసీసీ ఛైర్మన్ జై షా 'కెప్టెన్ణ అని సంబోధించాడు. దీనికి అక్కడున్న రోహిత్ శర్మ కూడా నవ్వులు చిందించాడు. రీసెంట్?గా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిర్వహించిన ఈవెంట్?లో టీమ్ఇండియా క్రికెటర్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, హర్మన్ ప్రీత్ కౌర్?తోపాటు జై షా కూడా పాల్గొన్నాడు. ఈ ఈవెంట్?లో మాట్లాడిన జై షా హిట్?మ్యాన్?ను కెప్టెన్? అంటూ పిలిచాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. 'మన కెప్టెన్ ఇక్కడే కూర్చొని ఉన్నాడు. అతడు టీమ్ఇండియాకు అతడు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించాడు. అందుకే నేను రోహిత్?ను కేవలం కెప్టెన్ అనే పిలుస్తా. 2023 వరల్డ్‌కప్ టోర్నీలో భారత్ వరుసగా పది మ్యాచ్?ల్లో నెగ్గింది. కానీ, ఆ టోర్నీలో ట్రోఫీ నెగ్గలేకపోయినా, మన జట్టు అభిమానుల హృదయాలు గెలుచుకుంది. తర్వాత నేను 2024 ఫిబ్రవరిలో రాజ్‌కోట్ వేదికగా ఓ విషయం చెప్పాను. వచ్చే ప్రపంచకప్?లో ట్రోఫీతోపాటు అభిమానుల హృదయాలను కూడా గెలుచుకోబోతున్నాం' అని ఆ ఈవెంట్?లో జై షా అన్నారు.ఇక ఇదే ఈవెంట్?లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ సైతం 2024 టీ20 వరల్డ్?కప్? గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మపై ప్రశంసలు కురిపించారు. రోహిత్ శర్మ జర్నీ గురించి చెబుతూ అతడు యువతకు స్ఫూర్తి అని అన్నారు. 'రోహిత్ చిన్నప్పుడు తన గ్రాండ్ పేరెంట్స్ వద్ద ఉండేవాడు. క్రికెట్ ప్రాక్టీస్ కోసం కిట్?తో బొరివాలి నుంచి చర్చ్?గేట్? దాకా లోకల్ ట్రైన్?లో ప్రయాణించేవాడు. అలా ఒక్కో మెట్టు ఎక్కుతూ టీమ్ఇండియా కెప్టెన్? దాకా ఎదిగిన తీరు అద్భుతం. అలా రోహిత్ భారత క్రికెట్?లో అత్యుత్తమ ఆటగాళ్లో ఒకడిగా నిలిచాడు. అతడి జర్నీ ప్రపంచానికే స్ఫూర్తి. అతడో ఐకానిక్ణ అని నీతా అంబానీ అన్నారు.కాగా, రోహిత్ శర్మ 2021లో టీమ్ఇండియా ఫుల్?టైమ్ కెప్టెన్?గా బాధ్యతలు అందుకున్నాడు. 2022 టీ20 వరల్డ్?కప్?లో సెమీస్?లో భారత్ ఓడింది. కానీ ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు ఐసీసీ టోర్నీల్లో భారత్?ను ఫైనల్?కు తీసుకెళ్లాడు రోహిత్. అతడి కెప్టెన్సీలోనే టీమ్ఇండియా ఏడాది కాలంలో రెండుసార్లు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్?గా నిలిచింది.అలా భారత్ క్రికెట్ జట్టు దాదాపు 17ఏళ్ల తర్వాత 2024లో టీ20 వరల్డ్?కప్?, అలాగే 8ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది రోహిత్ కెప్టెన్సీలోనే. దీంతో భారత్?కు ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్?గా ధోనీ తర్వాతి స్థానంలో నిలిచాడు.

# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...!

మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ.. బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.










పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.


సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులా హారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.

బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయులు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పూటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# కిచెన్ సింక్ స్మెల్ వస్తుందా..







కిచెన్ సరిగ్గా క్లీన్ చేయకపోతే చాలా స్మెల్ వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే కిచెన్ స్మెల్ రాకుండా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కిచెన్ సింక్ నుంచి స్మెల్ వస్తుంటే అక్కడ ఉండలేం ఇబ్బందిగా ఉంటుంది. ఇదిలానే ఉంటే కీటకాలు, వైరస్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ఎక్కువగా క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

వెనిగర్.. స్టౌ దగ్గర కిచెన్ వస్తే వెనిగర్ యూజ్ చేస్తే సమస్య తగ్గుతుంది. ఓ కప్పు నీటిలో 3 కప్పుల వెనిగర్ వేసి కాస్తా బేకింగ్ సోడా, నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పోసి సింక్ క్లీన్ చేయాలి. దీని వల్ల మరకలు, మురికి కూడా దూరమవుతుంది.

నాఫ్తలీన్ బాల్స్.. సింక్‌లోని వాసనని దూరం చేయడానికి ఈ బాల్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని మనం బాత్‌రూమ్స్, అల్మారాల్లో పెడతారు. అయితే వీటిని సింక్‌లోపల కాకుండా కింద పైప్ దగ్గర పెట్టండి. దీని వల్ల వాసన దూరమవుతుంది.

నిమ్మ తొక్కలు.. నిమ్మతొక్కలని వాడడం వల్ల సింక్ క్లీన్ అవుతుంది. అందుకోసం నిమ్మరసం పిండి అందులో ఉప్పు వేసి సింక్ వేసి రుద్దండి. అలానే అరగంట ఉంచి తర్వాత క్లీన్ చేస్తే సింక్ క్లీన్ అవుతుంది. మంచి స్మెల్ వస్తుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్.. కిచెన్ సింక్ నుండి స్మెల్‌ని దూరం చేసేందుకు పెప్పర్‌మింట్ ఆయిల్ హెల్ప్ చేస్తుంది. స్ప్రే బాటిల్‌లో కొద్దిగా నీరు పోసి అందులో 10 చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ వేసి దీనిని స్ప్రే చేయాలి. దీని వల్ల స్మల్ దూరమవుతుంది.

సబ్బు, బేకింగ్ సోడా, రాక్ సాల్ట్.. సింక్ క్లీన్ చేయడానికి సాధారణంగా సబ్బు, బేకింగ్ సోడా, రాకింగ్ సాల్ట్‌తో క్లీన్ చేయొచ్చు. వీటిని కలిపి కిచెన్ సింక్‌ని క్లీన్ చేయొచ్చు. దీని వల్ల చాలా వరకూ సింక్ క్లీన్ అవుతుంది. స్మెల్ కూడా దూరమవుతుంది.

వేడి నీరు..అదే విధంగా వారానికి ఓ సారైనా వేడి నీరు పోయండి. దీని వల్ల జిడ్డు మరకలు, వ్యర్థాలు బయటకి వెళ్తాయి. దీంతో పాటు డ్రైనేజీ క్లీన్ చేస్తుండాలి. దీని వల్ల సింక్ ఎక్కువగా స్మెల్ రాదు.



శీతాకాలంలో వాతావరణం ఎఫెక్ట్ జుట్టుపై ఎక్కువ పడుతుంది. ఈ సీజన్‌లో చలిగాలుల ప్రభావం, వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి కారణాల వల్ల జుట్టు పొడిబారుతుంది, అట్టలా మారుతుంది, చిక్కులు కూడా ఎక్కువగా పడుతుంది. హెల్తీ హెయిర్ ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే.. డ్రై హెయిర్ ఉన్నవారి బాధలు చెప్పనవసరం లేదు. చలికాలంలో చల్లని గాలుల జుట్టులోని నూనె తీసివస్తాయి, జుట్టును డీహైడ్రేట్ చేస్తాయి. ఈ సీజన్‌లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మృదువుగా మార్చుకోవడానికి.. కొన్ని న్యాచురల్ హెయిర్ మాస్క్‌లు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

తేనె, పాలతో.. ఈ సీజన్‌లో డ్రై హెయిర్ సమస్యను దూరం చేయడానికి, చిక్కులు సమస్యను తగ్గించుకోవడానికి.. తేనె, పాల హెయిర్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. తేనె జుట్టుకు తేమనందిస్తుంది. పాలలోని ప్రొటీన్లు, అమినో యాసిడ్స్ మీ జుట్టును లోతుగా హైడ్రేట్ చేస్తాయి. వాటిని మృదువుగా ఉంచుతాయి. జుట్టు చిక్కులు విడదీస్తాయి. మీ మాస్క్ వేసుకోవడానికి.. అరకప్పు పాలలో.. రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ఘాడత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు హెల్తీగా, సిల్కీగా ఉంటుంది. హెయిర్ గ్రోత్‌ను కూడా ప్రోత్సహిస్తుంది.

అరటి పండు, కొబ్బరి నూనెతో.. అరటిపండ్లులోని విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం , సిలికాన్ వంటి పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ఈ మాస్క్ పొడిబారిన జుట్టును పట్టులా మారుస్తుంది, చిక్కులు పడకుండా చేస్తుంది. ఈ మాస్క్ తయారు చేసుకోవడానికి.. బాగా పండిన మెత్తటి అరటి పండులో.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మాస్క్‌లా అప్లై చేయండి. మీ జుట్టును షవర్ క్యాప్‌తో

# శీతాకాలం ఈ మాస్క్ అప్లై చేస్తే..





కవర్ చేసి.. 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

అవకాడో, కొబ్బరి పాలతో.. అరకప్పు కొబ్బరిపాలలో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కురులకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేసి, నాణ్యమైన కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్‌లో మనం ఉపయోగించే అవకాడో కురులకు తగినంత తేమ అందించి అవి ప్రకాశవంతంగా కనిపించేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

కలబంద, ఆలివ్ ఆయిల్ మాస్క్.. కలబంద.. జుట్టుకు పెట్టడం వల్ల జుట్టులో సహజసిద్ధమైన తేమ నిలిచి ఉంటుంది. కలబందను ఆలవ్ ఆయిల్‌తో మిక్స్ చేసి అప్లై చేస్తే... పొడిబారిన, చిట్లిన జుట్టును మృదువుగా ఆరోగ్యంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జులో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపండి. మాడుకు, జుట్టుకు ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ స్కాల్ప్‌ను శాంతపరచి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.


# డయాబెటిస్ ఉందా..?




దయాబెటిస్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య. మన దేశంలోనూ దయాబెటిస్ కేసులు విస్తృతంగా పెరుగుతున్నాయి. విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. మధుమేహం సైలెంట్ కిల్లర్. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, నరాల సమస్యలు, హైపర్‌టెన్షన్, గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లు కారణంగా దయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాగు, జన్యుపరమైన కారణాల వల్ల కూడా షుగర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరైనా.. షుగర్ వ్యాధితో బాధపడుతుంటే, మీకు మధుమేహం ముప్పు పొంచిఉన్నట్లే. మీరు షుగర్ వ్యాధి బారిన పడకుండా.. మరింత శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం చాలానే ఉంది. పోషకాహార నిపుణురాలు లీమా మహాజన్ మీరు తీసుకోవాలసిన 5 జాగ్రత్తల గురించి ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో వివరించారు.








తగినంత ప్రొటీన్ తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. అమైనో ఆమ్లాలతో కూడిన ఇది కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జరిగే జీవక్రియలన్నీ వీటి రూపంలోనే సాగుతాయి. గ నిరోధక వ్యవస్థ సక్రమంగా పని చేయటానికి, హార్మోన్ల నియంత్రణకు, కండరాల దృఢత్వానికివి కీలకం. అంతేకాదు, ప్రొటీన్ మన కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. ప్రతిరోజూ మీ శరీర బరువుకు కనీసం 1 గ్రాము ప్రొటీన్ తీసుకోండి.

పిండి పదార్థాలు మనకు శత్రువు కాద కానీ, అతిగా తీసుకోవడం మంచిది కాదు. మీ డైట్‌లో కార్బోహైడ్రేట్లను తక్కువగానే తీసుకోండి. వాటికి బదులుగా, ప్రొటీన్లు, కూరగాయలు, చిక్కుళు ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ ఆహారంలో తీసుకోండి. ఇవి మీ రక్తప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి.. యాపిల్ సైడర్ వెనిగర్ సహాయపడుతుంది. మీ భోజనానికి 30 నిమిషాల ముందు గ్లాస్ వాటర్‌లో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తీసుకోండి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, భోజనానంతర చక్కెర స్పైక్‌లను మెయింటేన్ చేస్తుంది.

భోజనానికీ.. భోజనానికీ మధ్య గ్యాప్ ఇవ్వండి.. ప్రతి భోజనం మధ్య 4-5 గంటల గ్యాప్ ఇవ్వండి. రాత్రి 7 గంటల ముందే భోజనం పూర్తి చేసేయడానికి ప్రయత్నించండి. అంతేకాదు, నేట్ క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుకోండి. ఈ ఉపవాస కాలంలో మన శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది, అనవసరమైన బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది.



రోజూ వ్యాయామం చేయండి.. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించండి. 30 ఏళ్ల లోపుంటే పరుగు, జిమ్‌కు వెళ్లవచ్చు..ఆపై వయసు వారు నడక, ఎరోబిక్స్, యోగా లాంటివి చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే మంచిదని నిపుణులు అంటున్నారు.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది..







చలికాలంలో ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది.. చలికాలంలో స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే చల్లి వాతావరణంలో రంధ్రాలు బిగుతుగా ఉంటాయి. కాబట్టి, చర్మం ఎక్కువగా మురికి లేకుండా, తాజాగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలొస్తాయి. వాటిని దూరం చేసుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో చర్మాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి.

ఎందుకు పొడిబారుతుంది.. చలికాలంలో చర్మ సమస్యలు రావడం చాలా కామన్. చల్లని గాలుల కారణంగా చర్మం నుండి తేమ ఆవిరైపోతుంది. దీంతో స్కిన్ డ్రైగా మారుతుంది. బయట వచ్చే చల్లని ఉష్ణోగ్రతల కారణంగా బాడీ లోపల వేడిని స్టోర్ చేసేందుకు ట్రై చేస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గుతుంది. చర్మంలో ఆయిల్ స్రావాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల స్కిన్ డ్రైగా మారతుంది. దీనికోసం చర్మం పొడిబారకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఫేస్ ప్యాక్స్.. ఆయుర్వేద ఫేస్ ప్యాక్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి పొడిబారకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. ఆయుర్వేదంలో కొన్ని అత్యుత్తమ ఫేస్‌ప్యాక్స్ ఉన్నాయి. రకరకాల ఫేస్‌ప్యాక్స్‌ని తయారు చేసుకుని వాడొచ్చు.

ఏయే ప్యాక్స్.. ప్యాక్స్‌లో ఎక్కువగా పాలు, బాదం, రోజ్ వాటర్‌తో ప్యాక్ వేసుకోవచ్చు. వీటితో పాటు బొప్పాయి, తేనె, అరటిపండు, కలబంద, పాలు, తేనె, అలోవేరా, మీగడ వీటని ఉపయోగించి ప్యాక్ వేసుకుంటే చాలా వరకూ చర్మంలో తేమ పెరిగి పొడిబారడం తగ్గుతుంది.

ఆయిల్ మసాజ్.. చలికాలంలో చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఆయిల్ మసాజ్ చాలా మంచిది. అందుకోసం ఏ ఆయిల్స్ వాడాలో తెలుసుకోండి. బాదం నూనె, భృంగరాజ్ ఆయిల్, మంచి నూనె ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేస్తాయి..

ఏ నూనె వాడితే ఏ లాభాలు.. వేప నూనె.. ఇది అన్ని చర్మాలకు సూట్ అవుతుంది. వాపు, ఇన్ఫెక్షన్, మొటిమలు, చర్మ అలర్జీలని తగ్గిస్తుంది.

కొబ్బరినూనె : ఇది దద్దుర్లు, ఎరుపెక్కడ, చిన్న ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది.

బాదం నూనె : మొటిమలని తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

షాదావరి : షాదావరి ఆయిల్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది డ్రైనెస్ సమస్యని దూరం చేస్తుంది. చర్మాన్ని దృఢంగా, సాగేలా చేస్తుంది.

భృంగరాజ్ ఆయిల్ .. భృంగరాజ్ ఆయిల్ మొటిమలు, చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

# అందుకే వదులుకున్నా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ చిత్రంలో నటించే అవకాశం రావడం ఏ హీరోయిన్ కైనా అదృష్టమే. అటువంటి గోల్డెన్ ఛాన్స్ దక్కించుకొని కూడా, కొన్ని అనివార్య కారణాలతో ఆ సినిమా నుంచి తప్పుకుంది అందాల భామ సాక్ష వైద్య.

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్. ఇందులో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాశీ ఖన్నా పాత్ర కోసం మొదట సాక్ష వైద్యను ఎంపిక చేశారు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చింది. కొన్ని రోజులు షూటింగ్ కూడా చేసింది. ఏమైందో ఏమో తెలియదు కానీ సడన్ గా ఆమె స్థానంలోకి రాశీ వచ్చి చేరింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సాక్ష.. పవన్ కళ్యాణ్ సినిమా నుంచి తప్పుకోడానికి గల కారణాలను వివరించింది. 'ఉస్తాద్ భగత్ సింగ్లో పవన్ కళ్యాణ్ పక్కన నటించే ఛాన్స్ వచ్చినపుడు తాను ఎంతో సంతోషించానని, వారం రోజులు చిత్రీకరణలో కూడా పాల్గొన్నట్లు సాక్ష వైద్య తెలిపింది. అయితే తన ఫ్యామిలీ అత్యవసర పరిస్థితి కారణంగా తాను వేరే ఊరు వెళ్లాల్సి వచ్చిందని, అదే సమయంలో చిత్ర యూనిట్ నుంచి ఫోన్ వచ్చిందని, నెక్ట్సడే షూటింగ్‌లో పాల్గొనాలని చెప్పారని, కానీ తిరిగి వెళ్లలేని పరిస్థితుల్లో డేట్లు సర్దుబాటుచేయలేక ఆ ప్రాజెక్ట్ వదులుకున్నానని సాక్ష చెప్పింది. భవిష్యత్తులో మళ్లీ ఎప్పుడైనా పవన్‌తో కలిసి నటించే అవకాశం వస్తే వదులుకోనని, అలాంటి ఛాన్స్ కోసం ఎదురు చూస్తున్నానని చెప్పుకొచ్చింది. సాక్ష వైద్య ప్రస్తుతం శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి' సినిమాలో ఒక హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజ్ కానుంది. ఇందులో నిత్య అనే క్యారెక్టర్ లో నటించానని, తను నిజాయితీగా ఇన్నోసెంట్ గా కనిపించే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని తెలిపింది. శర్వాతో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని, ఆయన కామెడీ టైమింగ్ అద్భుతమని, అతడితో కలిసి పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్ అని సాక్ష పేర్కొంది.

# 100% వినోదం



రవితేజ, డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ నాయకానాయికలుగా తెరకెక్కిన చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. కిషోర్ తిరుమల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ సినిమా ఈనెల 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో హీరో రవితేజ మాట్లాడుతూ,' 'ఈసారి పండక్కి సరదా సరదాగా గోల చేద్దాం. ఇదొక్కటే కాదు.. వస్తున్న అన్ని సినిమాలు ఫుల్ ఎంటర్టైమెంట్. ఈసారి ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంక్రాంతి అవుతుందని నా ప్రగాఢ నమ్మకం' అని తెలిపారు. 'ఇది అద్భుతమైన జర్నీ. పాటలు, టీజర్‌కి సూపర్ రెస్పాన్స్ ఇచ్చారు. సినిమా అద్భుతంగా ఉంటుంది. ఈనెల 13న సినిమా రిలీజ్ అవుతుంది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ చూడాలని కోరుకుంటున్నాను' అని ఆషిక రంగనాథ్ చెప్పారు.


డింపుల్ హయాతి మాట్లాడుతూ,' రవితేజతో ఇది నాకు రెండో సినిమా. ఇది నా మొదటి సంక్రాంతి సినిమా. అందరూ థియేటర్స్‌లో సినిమా చూడాలని ఆశిస్తున్నాను' అని తెలిపారు. 'ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫన్ ఫిల్మ్. ఖచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు. సంక్రాంతికి రిలీజ్ అవుతున్న అన్ని సినిమాలు సూపర్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ కిషోర్ తిరుమల చెప్పారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి మాట్లాడుతూ,'మంచి ఎంటర్టైన్మెంట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. ఈ సంక్రాంతికి మా సినిమా సరదా సందడిని తెస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

# బాబా సెహగల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ' మన శంకర వరప్రసాద్ గారు '. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్ర పోషించారు. నయనతార హీరోయిన్‌గా నటించగా.. క్యాథరిన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. జనవరి 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. ప్రచారంలో తాజాగా 'హుక్ స్టెప్పు అనే సాంగ్ లాంచ్ చేశారు.

'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాకి భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ ఈ మూవీ వచ్చిన పాటలన్నీ చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. ఈ క్రమంలో





ప్రీరిలీజ్ ఈవెంట్ లో రిలీజ్ చేసిన 'హుక్ స్టెప్పు సాంగ్ మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ కంపోజ్ చేసిన ఈ డ్యాన్స్ నంబర్ కి చిరంజీవి తన హుక్ స్టెప్పులతో అదరగొట్టారు. వింటేజ్ మెగాస్టార్ ని గుర్తు చేశారు.

'హుక్ స్టెప్పు పాటని సింగర్ బాబా సెహగల్ పాడారు. 1995లో వచ్చిన 'రిక్షావోడు' సినిమాలో 'రూప్ తేరా మస్తానా' అనే సాంగ్ పాడిన బాబా.. దాదాపు 30 ఏళ్ల తర్వాత చిరంజీవి కోసం పాట పాడారు. తన ఎనర్జిటిక్ వాయిస్ తో అలరించారు. రామజోగయ్య శాస్త్రి ఈ పాటకి లిరిక్స్ రాశారు. ఆటా సందీప్, జ్యోతి రాజ్ దంపతులు ఈ పాటకి డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు.

# యాక్టింగ్ పీక్స్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ది రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యారు. మారుతి డైరెక్ట్ చేసిన ఈ చిత్రం జనవరి 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇది ప్రభాస్ కెరీర్ లోనే ఫస్ట్ హారర్ కామెడీ మూవీ. దానికి ఫాంటసీ కూడా యాడ్ చేశామని దర్శకుడు చెబుతున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో ఓ రేంజ్ లో అంచనాలు నెలకొన్నాయి. మరికొన్ని గంటల్లో ఈ చిత్రం రిలీజ్ అవుతుండగా.. తాజాగా సోషల్ మీడియాలో సినిమాకి సంబంధించిన ఓ ఆడియో క్లిప్ వైరల్ అవుతోంది. 'ది రాజాసాబ్ చిత్రాన్ని తెలుగుతో పాటుగా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ఇవాళ జనవరి 8 రాత్రి ప్రీమియర్ షోలు పడబోతున్నాయి. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రీమియర్లకు పర్మిషన్ వచ్చింది. అదనపు రేట్లు కూడా వచ్చాయి. తెలంగాణ గవర్నమెంట్ నుంచి టికెట్ రేట్ల పెంపుపై ఈరోజు జీవో వచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున ప్రీమియర్ షోలు ప్రదర్శించడానికి ప్లాన్ చేస్తున్నారు. 'ది రాజాసాబ్ చూసిన డిస్ట్రిబ్యూటర్ ఓ అభిమానితో ఫోన్ లో సినిమా విశేషాలు పంచుకున్న ఆడియో రికార్డ్ ఇది. ఇందులో ఆ డిస్ట్రిబ్యూటర్ మాట్లాడుతూ.. ప్రభాస్ ఫ్యాన్స్ విపరీతంగా ఎంజాయ్ చేస్తారని, మళ్లీ మళ్లీ చూస్తారని అన్నాడు. చిరంజీవి నటించిన 'దొంగ మొగుడు' సినిమా తరహాలో ఓ ఐదారు కామెడీ ఎపిసోడ్స్ పడ్డాయని పేర్కొన్నాడు. ప్రభాస్ స్క్రీన్ పై చాలా అందంగా కనిపించాడని, కూల్ గా చాలా బాగా యాక్టింగ్ చేశాడని చెప్పాడు. 24 సినిమాల్లో చేసిన యాక్టింగ్.. ఈ ఒక్క సినిమాలో చేస్తే ఎలా ఉంటుందో ఊహించుకోమని చెబుతున్నాడు. సెకండాఫ్ లో లాస్ట్ 30 నిమిషాలు అదిరిపోయిందని, ప్రభాస్ ఇరగదీశాడని, హాస్పిటల్ సీన్ లో యాక్టింగ్ పీక్స్ అని చెప్పాడు.

# నిరాశలో విజయ్ ఫ్యాన్స్



కోలీవుడ్ స్టార్ విజయ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'జన నాయగన్'. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ను సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విడుదలపై సందిగ్ధత నెలకొంది. మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా విడుదల వాయిదా పడింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది. కొన్ని అనివార్య కారణాలతో సినిమాని పోస్ట్ పోన్ చేస్తున్నామని, త్వరలోనే కొత్త విడుదల తేదీని వెల్లడిస్తామని పేర్కొంది.


"మా శ్రేయోభిలాషులకు, ప్రేక్షకులకు ఈ వార్తను తెలియజేయడానికి మేము చాలా విచారిస్తున్నాము. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జన నాయకన్ణ సినిమా జనవరి 9న విడుదల కావాల్సి ఉంది. అయితే మా నియంత్రణలో లేని కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సినిమా విడుదల వాయిదా పడింది. ఈ సినిమాపై మీకున్న అంచనాలు, ఉత్సాహం, భావోద్వేగాలను మేము పూర్తిగా అర్థం చేసుకోగలము. ఈ నిర్ణయం తీసుకోవడం మాకు కూడా చాలా కష్టమైన విషయమే. కొత్త విడుదల తేదీని వీలైనంత త్వరలో ప్రకటిస్తాము. అప్పటి వరకు, ప్రేక్షకులు, అభిమానులు ఓపికతో ఉండి మాపై మీ ప్రేమాభిమానాలను ఇలాగే కొనసాగించాలని వినయపూర్వకంగా కోరుకుంటున్నాము. మీ అచంచలమైన మద్దతే మా జన నాయగన్ టీమ్‌కు అతిపెద్ద బలం. అది మాకు ఎంతో విలువైనది" అని కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ప్రకటనలో పేర్కొంది.

# 1 కంటే అద్భుతంగా..



వర్ష బొల్లమ్మ ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వం వహించారు. మేఘ లేఖ, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలు పోషించారు. కోవెలమూడి సత్య సాయిబాబా, వేమూరి హేమంత్ కుమార్ నిర్మించారు. ఈ సిరీస్‌కి కొనసాగింపుగా 'కానిస్టేబుల్ కనకం 2 నేటి (గురువారం) నుంచి ఈటీవీ విన్‌లో రాబోతుంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో వర్ష బొల్లమ్మ మాట్లాడుతూ,"కానిస్టేబుల్ కనకం' నాకు చాలా ప్రత్యేకం. ఇంత అద్భుతమైన ఎమోషన్ ఉన్న స్టోరీకి నన్ను ఎంపిక చేసినందుకు డైరెక్టర్ ప్రశాంత్‌కి థ్యంక్యూ. సీజన్ 3 కూడా చేయాలని కోరుకుంటున్నాను. సాయిబాబా, హేమంత్ లాంటి ప్రొడ్యూసర్స్ ఇండిస్ట్రీలో ఉంటే చాలా అద్భుతంగా ఉంటుంది. వాళ్లు మరింత అద్భుతమైన కంటెంట్ చేయాలని కోరుకుంటు న్నాను. 'చిరంజీవి ట్రైలర్ లాంచ్ చేయడంతో కనకం ప్రయాణం మొదలైంది. సీజన్ 2 ఆయన సినిమా థియేటర్‌కి రావడంతో పాటు ముగుస్తుంది. క్రికెట్‌లో ఒక ఓవర్‌లో ఆరు బంతులు ఉంటాయి. 'అనగనగా, ఎయిర్, కానిస్టేబుల్ కనకం, లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్.. ఇలా ఐదు బౌండరీలు అయ్యాయి. ఇప్పుడు కానిస్టేబుల్ కనకం సీజన్ 2 కూడా బౌండరీ కాబో తోంది. నిర్మాత సాయి బాబా చాలా ప్యాషన్ తో పని చేశారు.

# రాజు గారి కోసం...



నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'అనగనగా ఒక రాజు'. ఇది ఔట్ అండ్ ఔట్ కామెడీ ఎంటర్‌టైనర్. ఇందులో మీనాక్ష చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ప్రచారంలో భాగంగా ట్రైలర్ రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అయ్యారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని వెల్లడించింది.

'అనగనగా ఒక రాజు' సినిమా ట్రైలర్ గురువారం జనవరి 8న ఉదయం 10 గంటలకు రిలీజ్ కానుంది. హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్లో ఈవెంట్ నిర్వహించనున్నారు. అయితే నవీన్ పోలిశెట్టి కోసం కింగ్ అక్కినేని నాగార్జున రంగంలోకి దిగుతున్నారు. సినిమా ట్రైలర్‌కి ఆయన వాయిస్ ఓవర్ ఇస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. దీనికి సంబంధించి ఓ ఫోటోని సోషల్ మీడియాలో పంచుకున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.